# ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | 9 పేజీలు



5

సమస్యలు పరిష్కరించాలంటు ఎమ్మెల్సీ ఎన్నికల బహిష్కరణ

## కలెక్టర్ హామీతో ఓటు వేసిన భీంపూర్ పట్టభద్రులు



## ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా..

# ఎమ్మెల్సీ ఎన్నికలు




- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీగా పోలింగ్
- ఊపిరి పీల్చుకున్న యంత్రాంగం
- ఉపాధ్యాయ నియోజకవర్గంలో భారీగా పోలింగ్
- పట్టభద్రుల నియోజకవర్గంలో తగ్గిన పోలింగ్
- పర్యవేక్షించిన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులు
- పకడ్బందీగా పోలీసుల బందోబస్తు
- మంచిర్యాల జిల్లాలో బీజేపీ నాయకుల నిరసన
- రాళ్లు రువ్వుకున్న బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణలో మూడు శాసనమండలి నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంలో పాటు ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి గురువారం జరిగిన పోలింగ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా హోరాహోరీగా కనిపించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఉపాధ్యాయ నియోజకవర్గంలో భారీగా పోలింగ్ జరిగింది. 4 జిల్లాల పరిధిలో 5,693 ఉపాధ్యాయ ఓట్లకు గాను 5,030 పోల్ అయ్యాయి. 88.3 శాతం భారీగా ఓట్లు నమోదయ్యాయి. పట్టభద్రులకు సంబంధించి పోలింగ్ శాతం ఉపాధ్యాయ నియోజకవర్గంతో పోలిస్తే తగ్గింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 69,134 ఓట్లకు 47,106 ఓట్లు నమోదై 68.1% ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.


6

ఆర్టీసీ బస్సు పై

## విరిగిపడిన భారీ వృక్షం

- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం..
- ప్రమాదంలో బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు
- ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు..
- చాకచక్యంగా వ్యవహరించిన బస్సు డ్రైవర్

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ నుంచి ఆదిలాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సుపై రాఘాపూర్ వద్ద బస్సుపై పురాతన భారీ వృక్షం పడింది. ఈ ప్రమాదంలో బస్సు అద్దాలు పగిలిపోగా డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. 70 మంది ప్రయాణికులతో వెళుతున్న బస్సుపై చెట్టు విరిగిపడగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులను సురక్షితంగా కాపాడారు.

పోలీస్ అధికారులపై

## ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్




9

క్రీడలతో స్నేహభావం

## పెరుగుతుంది

- ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల క్రీడాకారుల మధ్య స్నేహభావం పెరుగు తుందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ అన్నారు. బజార్‌హత్నూర్ మండలం జాతర్ల గ్రామంలో మినీ స్టేడియంలో నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 48వ అంతరాష్ట్ర క్రీడ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింథటిక్ మ్యాట్, విద్యుద్దీపాల మధ్య క్రీడలను ఐదు దశాబ్దాలుగా నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.



9లో

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా
- ఇంద్రవెల్లిలో పోలింగ్, పీహెచ్‌సీల తనిఖీ
- అనుమతి లేకుండా గైర్హాజరైన వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

ఉద్యోగులు సక్రమంగా డ్యూటీ చేయకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీనితనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్‌తో పాటు పీహెచ్‌సీ సందీప్, పీహెచ్‌సీ జ్యోతి, సూపర్వైజర్ సురేష్, ఎంఎల్‌హెచ్ పూజ అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా
# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

■ జిల్లా ఎన్నికల అధికారి, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ■ పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్
■ ఓటు వేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు ■ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం సీపీ శ్రీనివాస్









మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
జిల్లాలో మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణం లో కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులు, సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ ద్వారా జిల్లాలో కొనసాగుతున్న పోలింగ్ సరళిని పర్యవేక్షించి, నస్పూర్ మండలం తీగల హాడ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు, 181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా లో ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, వెలుతురు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతను తెలుసుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. శిరీష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ తీరుపై ఆరా

### పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
లోకేశ్వరం మండల కేంద్రం జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 68వ నంబరు శాసనమండలి ఎన్నికల కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఏర్పాటు చేసిన తాగునీరు, అత్యవసర వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయి ఎంతవరకు కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు.

## గ్రామస్తులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
మారుమూల గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని మారు మూల గ్రామాలైన హర్కయి, భీంలనాయక్ తండాలలో ఆయన పర్యటించారు. గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామస్తుల చిరకాల స్వప్నం ప్రధాన బీటీ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభించేలా కృషి చేస్తానన్నారు. గ్రామంలోని యువకులకు క్రీడా సామగ్రి అందజేస్తానని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామంలోని ఇద్దరు వికలాంగులకు ఆర్థిక సహాయం చేయడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజారాం, మాజీ నెడ్ క్యాబ్ చీలుకూరి భూమయ్య, దుబ్బుల చంద్రశేకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ నగేష్

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
గురువారం మండల కేంద్రంలోని నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఇందులో భాగంగా మొత్తం 67.45% పోలింగ్ కాగా అందులో ఉపాధ్యాయుల ఓటు హక్కులో భాగంగా 49 మందిలో 48 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా పట్ట భద్రులు 371 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 292 మహిళలు 79 మంది ఓటు వేశారు. మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీ గోడం నగేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు పెద్ద ఆయుధమని, అందరూ బాధ్యతతో వేయాల్సిన అవసరముందని, ఓటు వేసేనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి నాంది పలుకుతాం అని అన్నారు.





### రామ మందిర నిర్మాణానికి
## రూ.50వేల విరాళం

జన్నారం, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తుముల రామ్ కిషన్ అయోధ్య ఆలయ నిర్మాణానికి ఆలయ నిర్మాణ సమయంలో మండలంలోని ఆర్ఎస్ఎస్ బీజేపీ నాయకులకు రూ.50వేల విరాళంగా అందించారు. అతనికి తిమ్మాపూర్ గ్రామం నుంచి అయోధ్య కుంభమేళాకు వెళ్లి వచ్చిన రామ భక్తులు గురువారం గ్రామ మాజీ సర్పంచ్ కణక వెంకటేష్ ఉపసర్పంచ్ చంద్రయ్య, శ్రీనివాస్ సత్తన్న, శేఖర్ భీమయ్య తదితరులు రామకిషన్‌కు అయోధ్య నుంచి తెచ్చిన తీర్థ ప్రసాదాలు, అందించారు. తిమ్మాపూర్ గ్రామ ప్రజలపై శ్రీరాముని కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.

## చికిత్సపొందుతూ ఒకరి మృతి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కేసుల గూడాకు చెందిన మాడవి రామ్‌సావ్ తీవ్రంగా గాయపడ్డాడు. రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో గాయపడ్డ రామ్‌సావ్ హైదరాబాద్‌కు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

### పొరపాట్లకు తావులేకుండా
# పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల ఇంజనీరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ శాతం వివరాలను కంట్రోల్ రూమ్ నకు అందజేయాలన్నారు. ఓటర్ల కోసం ఏర్పాటుచేసిన త్రాగునీరు, అత్యవసర వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు నిరంతరం పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలన్నారు. ఇప్పటివరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లు అనుమతించకూడదని సూచించారు. వరుసలో నిలబడిన ఓటర్లను, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. అనంతరం కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. పోలింగ్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌కు అందజేయాలని అధికారులకు సూచించారు.



### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- జిల్లా ఎన్నికల అధికారి, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా
- పోలింగ్ సరుళిని పరిశీలించిన కలెక్టర్
- ఎన్నికలను బహిష్కరించిన భీంపూర్ మండల పట్టభద్రులు
- గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ ఇవ్వడంతో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)** ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల టీచర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా పట్టభద్రులు 14935 మంది ఉండగా ఇందులో 10375 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో 69.47% గ్రాడ్యుయేట్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అటు జిల్లా వ్యాప్తంగా 1593 మంది ఉపాధ్యాయులు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుకు దరఖాస్తు చేసుకోగా 1478 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది ఇలా ఉంటే ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందు ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ మండలానికి చెందిన పట్టభద్రుల జేఏసీ సభ్యులు ఏళ్లు గడుస్తున్నా రోడ్డు సమస్యను అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిష్కరించడం లేదని, అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తామంతా ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నామని తెలిపారు. దీనికి స్పందించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా పట్టభద్రులు తెలియజేసిన సమస్యను ఎన్నికల అనంతరం పరిష్కరించేందుకు వారితో మాట్లాడి హామీ ఇవ్వడంతో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో ఆ మండలంలోని 247 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మండల అధికారులు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు 92.98 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోవడం గమనార్హం.





## ఆలయ అభివృద్ధికి కృషి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లక్కారం గ్రామ సమీపంలోని పోచమ్మ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పోచమ్మ ఆలయాన్ని సందర్శించి, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులతో కలసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. గ్రామస్తులు ఆలయంలో నెల కొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆలయంలో తాగునీటి కోసం బోర్ బావి వేస్తామని, రేకుల షెడ్డు ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## 'కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం'

**కాసిపేట, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)** మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తెలిపారు. గురువారం ఆయన కాసిపేట మండల కేంద్రంలో పట్టభద్రులతో మాట్లాడారు. ఆయనతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్

**కుభీర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రమైన కుభీర్ ఉన్నాత పాఠశాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. దీంతో మండలంలో ఉన్న గ్రాడయేట్ ఓట్లు 699ఉండగ అందులో 467మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఉద్యుగులు 63కు 55మంది ఓటు చేశారని ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి ప్రభాకర్ తెలిపారు. ఎన్నికలు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటలకు ముగిసాయి. పోలింగ్ బూత్ వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా 144సెక్షన్ విధించి పోలీస్ బందోబస్త్ చేపట్టడం జరిగింది. ఎన్నికలు పర్యవేకషన్ అధికారి నవనీత్ కుమార్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించారు. ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ చేపట్టారు. కిరణ్ కొమ్రే ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.



## పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తా



**కౌటాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం కౌటాల మండలం తాటిపెల్లి గ్రామంలో రైతులు పండించిన మిర్చి పంటను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో కోనప్ప మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రైతులందరికీ వ్యవసాయానికి ఉచిత కరెంట్‌ను ఇప్పించానని గుర్తు చేశారు. రైతులను రాజు చేసేందుకు తాను అహర్నిశలు కృషి చేశానని, పంటకు కూడ మంచి గిట్టుబాటు ధర లభించిందని పేర్కొన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల్లో బోర్లు వేసుకున్న రైతులకు విద్యుత్ కనెక్షన్ దగ్గరుండి ఇప్పించానని తెలిపారు. పంట మార్పిడి చేస్తే రైతులకు మంచి దిగుబడి వస్తుందని, గిట్టుబాటు ధర వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఆయన వెంట కొమరం మాంతయ్య, వసంత్, మధుకర్, మనీష్, మౌనిష్, సంతోష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.



### పోలింగ్ ప్రక్రియను..

## సజావుగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- పోలింగ్ సరుళిని పరిశీలించిన కలెక్టర్
- ఓటు వేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ శ్రీనివాస్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)** మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, వెలుతురు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి వరసలో నిలబడి ఉన్న వారికి చిట్టీలు అందించి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నామని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భద్రతా చర్యల మధ్య కరీంనగర్‌లోని స్ట్రాంగ్ రూముకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించి మొత్తం 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణ కోసం 19 మంది ప్రిసైడింగ్ అధికారులు, 87 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు. కార్యక్రమంలో పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ముధోల్‌లో ప్రశాంతంగా

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ జానకీ షర్మిల
- మండలంలో గ్రాడ్యుయేట్ 77.12శాతం
- టీచర్ ఓటింగ్ 84.74శాతం నమోదు..

**ముధోల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎమ్మెల్సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటింగ్ 77.12శాతం, టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్ 84.74 శాతం నమోదైనట్లు పీవో శ్రీకర్ తెలిపారు.ముధోల్ మండలంలోని 494 మంది పట్టభద్రులకు గాను 381 పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంటే ఇందులో 275 మంది పురుషులు. 106 మహిళ పటభద్రులు ఓటు వేశారు. మొత్తం 77.12శాతం ఓటింగ్ శాతం నమోదైంది. అలాగే ఎమ్మెల్సీ టీచర్ ఓటర్లు మొత్తం 118 ఉండగా అందులో 100 టీచర్స్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 67 పురుషులు 33 మహిళలు తమ ఓటు వేశారు. అంటే 84.74శాతం ఓటింగ్ నమోదయింది. పోలింగ్ కేంద్రాన్ని ఉదయం జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినీష్ కుమార్‌లు సందర్శించి ఓటింగ్ సరళి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిలు ఓటర్ సరళిని తమ తమ పార్టీ నాయకులకు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద ముధోల్ సిఐ మల్లేష్ నేతృత్వంలో ఎస్సై సంజీవ్ ఆధ్వర్యంలో గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం మందకొడిగా సాగిన ఓటింగ్ సరళి మధ్యాహ్నం 12 గంటల నుండి పుంజుకుంది.



# మంచిర్యాలలో ఎమ్మెల్సీ పోలింగ్‌లో తీవ్ర ఉద్రిక్తత

■ ఎస్సై దురుసు ప్రవర్తన.. బీజేపీ నాయకుల నిరసన ■ రాళ్లు రువ్వుకున్న బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు..
■ ఎస్ఐ సుగుణాకర్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా ■ రోడ్డు పై బైఠాయించి నిరసన
■ ఎవరిపై చెయ్యి చేసుకోలేదు ఎస్ఐ ■ పోలింగ్ బూత్‌లలో ప్రచారం నిర్వహిస్తే బయటకు పంపిచ్చాం..



**మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా కొన్ని చోట్ల ప్రశాంతంగా, మరి కొన్ని చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా, నస్పూర్ మున్సిపాలిటీలోని తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ, కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతపై స్థానిక ఎస్ఐ చేయి చేసుకున్నారని పేర్కొంటూ కార్యకర్తల ఆందోళనకు దిగారు. దీంతో బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దూసు కెళ్ళాయి. పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టి.. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కాగా పోలీసు కమిషనర్ శ్రీనివాస్ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్ఐ కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని స్థానిక బీజేపీ నేత కమలాకరరావు ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎస్ఐ బీజేపీ నేతపై దాడి చేశారంటూ బీజేపీ కార్కకర్తలు ఆందోళనకు దిగారు. మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బీజేపీ శ్రేణులపై దూసుకు వచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య పరస్పరం వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఒక నొక దశలో పరిస్థితి చేజారి ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సంఘటన ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసు కువచ్చారు. ఈ ఎన్నికలను రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. మంచిర్యాల బీజేపీ నాయకుడు కమలాకర్ రావుపై స్థానిక నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ దురుసుగా ప్రవర్తించాడని నిరసిస్తూ గురువారం నస్పూర్‌లోని తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ వద్ద బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు. ఈ ఘటనపై తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకుడు ఎర్రబెల్లి. రఘునాథ్ ఘటనా స్థలానికి చేరుకుని కమలాకర్ రావు సహా ఇతర బీజేపీ నాయకులను పరామర్శించారు. ఎస్ఐ ప్రవర్తనను నిరసిస్తూ కమలాకర్ రావు రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్ఐ తాను ఎవరిపై చెయ్యి చేసుకోలేదన్నారు. పోలింగ్ బూత్‌లలో ప్రచారం నిర్వహిస్తే బయటకు పంపామని అన్నారు. కమలాకర్ రావు పై ఎస్సై చేయి చేసుకోలేదని కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకొని వివరిస్తుండగా మాట మాట పెరిగి బీజేపీ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు వారిని ఆపే ప్రయత్నం చేసినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో రామగుండం సీపీ శ్రీనివాసులు అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను శాంతింప జేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు దంపతులు

**మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని గురువారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావు, డీసీసీ అధ్యక్షులు సురేఖ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ గురువారం వినియోగించుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నేటి నుంచి కొత్త టీచర్లకు శిక్షణ

**నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

డీఎస్సీ-2024 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు శుక్ర, శని, ఆదివారాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు డీఈవో రామారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్జీటీ ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు కస్బా హైస్కూల్, ఎస్జీటీ తెలుగు మీడియం ఉపాధ్యాయులకు గాజుల్పేటలోని పంచశీల్ బీఎడ్ కాలేజీలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో 89.27 ఓటింగ్ శాతం నమోదు

**నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో శాసనమండలి ఓటింగ్ పూర్తయింది. సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికల సమయం ముగియగా. ఆ సమయానికి వరుసలో నిలబడి ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం జిల్లాలో 1282 మంది పురుష, 684 స్త్రీ ఉపాధ్యాయ ఓటర్లను కలుపుకొని మొత్తం 1966 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉండగా వీరిలో 1146 మంది పురుష, 609 మంది స్త్రీ ఉపాధ్యాయ ఓటర్లు కలుపుకొని, 1755 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 89.27 గా నమోదయింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 11497 పురుష, 5644 స్త్రీ ఓటర్లను కలుపుకొని మొత్తం 17141 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. వీరిలో 8434 మంది పురుష, 4008 మంది స్త్రీ ఓటర్లను కలుపుకొని మొత్తం 12442 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 72.59 శాతం ఓటింగ్ నమోదయిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



## అన్ని దానాల కన్నా.. అన్నదానం గొప్పది



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని టీచర్స్ కాలనీ అభయాంజనేయ ఆలయంతో పాటు భోరజ్ మండలం గూడ శివాలయన్ని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలుస్వీకరించారు. అనంతరం తలమడుగు మండలం ఝరి లయంలో అన్నప్రసాదానికి 2 క్వింటల్లు బియ్యం, నందిగామ ఆలయానికి వచ్చే భక్తులకోసం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు రమేష్, ప్రభాకర్, పురుషోత్తం యాదవ్, భగవండ్లు, నారాయణ సుభాష్, రతన్ నారాయణ్, రమేష్ విట్టల్, శివారెడ్డి, భూమారెడ్డి, రాకేష్ ఉన్నారు.

# బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్**

**కుభీర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుభీర్‌లో గురువారం బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్ కొమ్రే వార్ తెలంగాణ రాష్ట్ర సమితి క్యాలెండర్ మరియు డైరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముధోల్ నియోజక వర్గం లో ఉన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలకు మోసం చేస్తుందని అన్నారు. దింతో రైతులకు రైతు బంధు విడుదల చేస్తామని చెప్పిన ఇప్పటి వరకు కనీసం రెండు ఎకరా లకు కూడా రైతు బంధు డబ్బులు జమ చేయలేదని విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు సరైన సమయంలో రైతు బందును విడుదల చేసి రైతులకు పెట్టుబడి సహాయం అందించిన ప్రభుత్వం అంటే బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎనిలా అనిల్ వైస్ ఎంపీపీ మోహి యొద్దీన్ కందురు దత్తు, పుప్పల పీరాజీ, గిరి పోశెట్టి దొంతుల లింగన్న, బాబు కాశినాథ్ వద్నామ్ దత్తు మండల బిఆర్ ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్టీపీపీలో కొత్త ప్లాంటు పనులపై సమావేశం




**జైపూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు(ఎస్టీపీపీ) విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మించనున్న 800మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటు పనులపై సన్నాహాక సమావేశం నిర్వహించారు. గురువారం ఎస్టీపీపీ అడ్మిన్ భవన కార్యాలయంలో ఇంచార్జీ ఈడీ శ్రీనివాసులునే తృత్వంలో ఆయా శాఖల అధికారులతో చర్చించారు. మూడో యూనిట్ నిర్మాణానికి అన్ని అనుమతులు లభించాయని, రాబోయే కొద్ది రో జుల్లో పనులు ప్రారంభం అవుతాయని తెలి పారు. ఈ మేరకు సివిల్ వర్క్స్, ఇంజినీరింగ్, ఫారెస్ట్, ఎలక్ట్రికల్, ఆపరేషన్స్, నిర్వహణ పనులపై ఆయా విభాగాధిపతులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎస్టీపీపీ వోఅండ్అం చీఫ్ జెన్సింగ్, ఏజీఎంలు ప్రసాద్, సుధాకర్, మద న్మోహన్, కొత్త ప్లాంటు కోర్డినేటర్ వేణుగోపాల్రావు, డీజీఎం పర్సనల్ అజ్మీరాతుకరాం, ఎస్వోటు డీఈ ప్రభాకర్రావు తదితరులు పాల్గొన్నారు.



## శివ భజనతో హోరెత్తిన
# శ్రీ పశుపతినాథ్ శివాలయం

- స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల క్యూ
- ముధోల్ శివాలయంలో భక్తులరద్దీ
- భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు ఆష్ట తదితర గ్రామాల్లో శివాలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగాయి. గురువారం రోజు ముధోల్‌లోని శ్రీ పశుపతి నాథ్ శివాలయంలో భక్తులతో సందడితో మారుమోగింది. మహా శివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని జాతర ఉ త్సవాలు ముగిశాయి. శ్రీ పశుపతినాథునికి ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా అన్న పూజ నిర్వహించారు. ఆలయంలో శివ స్తోత్రం తో పాటు కీర్తన భజన భక్తుల శైవ నామస్మరణ తో మార్మోగిపోయాయి. నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ముధోల్ శాసనసభ్యులు రామారా వు పటేల్ శ్రీ పశుపతినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడు రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్త పురస్కరించుకొని ఎమ్మెల్యేను రామారావు పటేల్ ను బి డి సి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ని ర్వహించారు. అన్నప్రసాద స్వీకారా నికి దాదాపు వేలాది మంది భక్తులు భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఈవో అన్వర్



అలీ సిబ్బందితో జాతర పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతపై దృష్టి సారించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసర



ప్రాంతాల్లో వివిధ రకాల వస్తువులు, తినుబండారాల దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. మహిళలు వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తుల సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సంజీవ్ కుమార్ గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా ముగిసిన
# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**సారంగాపూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమై 4 గంటలకు పోలింగ్ స్టేషన్‌లో ఉన్న ఓటర్లకు టోకెన్ ఇవ్వగా 5.50 నిమిషలవరకు ఓటును వినియోగించుకున్నారు. పట్టభద్రులు 982 మందికి గాను 731 74%శాతం మంది ఓటు వినియోగించుకోగా,ఉపాధ్యాయులు 61 మందికిగాను 55, 90%శాతం మంది ఓటువేశారు. పోలింగ్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో బట్టి బందోబస్తు నిర్వహించారు.

## పోలింగ్ ప్రక్రియను
# పకడ్బందీగా నిర్వర్తించాలి
### ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం సమీపంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాలలోని శాసనమండలి ఎన్నికల కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్ని వసతులను, పోలీసు బందోబస్తును ఆయన పరిశీలించారు. పోలింగ్ శాతపు వివరాలను నమోదుచేసి అధికారులకు అందజేయాలన్నారు.



# కలెక్టర్ హామీతో ఓటు వేసిన భీంపూర్ పట్టభద్రులు



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందు ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ మండలానికి చెందిన పట్టభద్రుల జేఏసీ సభ్యులు ఏళ్లు గడుస్తున్నా తమ రోడ్డు సమస్యలు అధికారులు ప్రజా ప్రతినిధులు పరిష్కరించడం లేదని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తామంతా ఓటు వేయకూడదని నిర్ణ యించుకున్నామని ఎన్నికలకు ముందే విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీనికి స్పందించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా పట్టభద్రులు తెలియజేసిన సమస్యను ఎన్నికల అనంతరం పరిష్కరించేందుకు వారితో మాట్లాడి హామీ ఇవ్వడంతో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో మండలంలోని 247 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మండల అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు 92.98 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోవడం గమనార్హం.

# వేలాలకు జాతరకు పోటెత్తిన భక్తులు



**జైపూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వేలాల జాతరకు రెండో రోజు గురువారమూ భక్తులు పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర, సిరోంచా, గడ్చిరోలి నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ప్రతియేటా మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జాతర సాగుతుంది. తొలి రోజు బుధవారం భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గట్టు మల్లన్న సన్నిధికి చేరుకుని దొణలో స్వయంభూగా వెలిసిన మల్లన్నస్వామికి బోనాలు, పట్నాలతో మొక్కులు చెల్లించారు. రాత్రంతా జాగారం చేసిన భక్తులు గురువారం తెల్లవారుజామున గోదావరి నదిలో స్నానాలు ఆచరించి దర్శనానికి బారులు తీరారు. దర్శనానికి ఐదుగంటలకు పైగా సమయం పట్టింది. శివసత్తుల పూనకాలు, లయబద్ధక నృత్యాలు, లక్ష్మీదేవరుల ప్రదర్శనలు, ఒగ్గు పూజారుల ఢమరుక మోతలతో వేలాల పరిసరాలు మార్మోగాయి. పోలీసులు 600 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 50కి పైగా సీసీ, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు.



## ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని
# పరిశీలించిన కలెక్టర్

**దండేపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలో ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. తహసిల్దార్ సంధ్యారాణి ఉన్నారు.

**ప్రశాంతంగా ఓటింగ్..**
దండేపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాటశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నిర్వహించిన మూడు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. 21 కేంద్రాల్లో 83 ఓటర్లకుగాను79. 28 లో912 ఓటర్లకు 633 .29 కేంద్రాల్లో 936కు 658 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఓటుహక్కు వినియోగించుకున్నారు.



# యూరియా కోసం రైతుల పడిగాపులు

**ఖానాపూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువుల కొరత లేకుండ చూస్తామని చెపుతున్న రైతులకు మాత్రం యూరియా అందని ద్రాక్షగా మిగిలింది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో యూరియా గత వారం రోజుల నుండి కొరటనే ఉన్నది. గురువారం యూరియా కోసం రైతులు ఖానాపూర్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్నారు. ఇక్కడి రైతులు వరి సాగు, మొక్కజొన్న పంట సాగు చేస్తూవుంటారు. కానీ వేసంగి వరి పంట వేసి నెల రోజులు అవుతున్న వరి పంటలకు, మొక్కజొన్న పంటకు యూరియా అవసరం ఉన్న వరి సాగుకు యూరియా దొరకడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు మూడు రోజుల నుంచి తిరుగుతువున్నామని, ఈరోజు యూరియా వస్తుంది అని తెలువగానే ఉదయం వచ్చి పడిగాపులు చేస్తున్నట్లు వారు తెలుపరు. ఇకనైనా ప్రభుత్వం రైతులపై చిన్న చూపు చూడకుండా వెంటనే యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## సూర్యాపూర్‌లో అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు

**ముథోల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**
మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని సూర్యాపూర్‌లో గురువారం అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు నిర్వహించారు. అంతకుముందు సూర్యా పూర్ రాజరాజేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పూజలు చేశారు. అనంతరం కుస్తీ పోటీలను వీక్షించారు. పోటీల్లో గెలుపొందిన విజేతకు రూ. 6100 నగదు, వెండి కడియం బహూకరించి సన్మానించారు. రెండో విజేతకు రూ.3 వేల నగదు అందజేసి సత్కరించారు.



## పోలింగ్‌ను పరిశీలించిన
# పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి

మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
పట్టభద్రులు, ఉపాధ్యాయులు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటుని వినియోగించుకోవడానికి నూతన ఉత్సాహంతో, ముందుకు వచ్చి ప్రజాస్వామ్యంను కాపాడటంలో భాగస్వాములు అవుతున్నారని పట్టభద్రుల అభ్యర్థి పూట్నూరి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధానంను పరిశీలిం చారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న
# డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం నిర్మల్ నియోజకవర్గ మామడ మండలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు. నాయకులు, మొహమ్మద్ రఫీ, సమ వికాస్, తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## సామూహిక వివాహాలు
# పేదలకు వరం



సిర్పూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
సామూహిక వివాహాలు పేదలకు వరం లాంటివని, అవి పేదలకు ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ ఆత్రం సుగుణ తెలిపారు. సిర్పూర్(యు)లోని మహాగాం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సూరోజీ బాబా పుణ్యతిథిని పురస్కరించుకొని గురువారం సామూహిక వివాహాలు జరిగాయి. కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గోదావరిలో గల్లంతైన
# వ్యక్తి మృతదేహం లభ్యం

కోటపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
కోటపల్లి మండలం ఎర్రాయిపేట గ్రామ సమీపం వద్ద శివరాత్రి సందర్భంగా గోదావరి నదిలోకి పుణ్యస్నానానికి వెళ్లి గల్లంతైన రాదండి రాజేష్ (50) అనే వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది.రాజేష్ బుధవారం నదిలోకి పుణ్యస్నానం కోసం వెళ్లి గల్లంతయ్యాడు. ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో గాలింపుచర్యలు చేపట్టగా గురువారం మృతదేహం లభించింది.

# ఆర్టీసీ బస్సుపై విరిగిపడిన భారీ వృక్షం

### తప్పిన ప్రమాదం - డ్రైవర్‌కు స్వల్ప గాయాలు - ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు



ఆదిలాబాద్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ నుండి ఆదిలాబాద్ వైపు వస్తున్న ఆర్టిసి బస్సు పై మార్గ మధ్యంలో రాఘపూర్ వద్దా ఒక్కసారి ముందుకు కదులుతున్న బస్సుపై పురాతన భారీ వృక్షం పడింది. ఈ ప్రమాదంలో బస్సు అద్దాలు పగి లిపోగా డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. అయితే 70 మంది ప్రయాణికులతో బయలుదేరి వెళుతున్న బస్సుపై గుడిహత్నూర్ మండలంలోని రాఘపూర్ సమీ పంలో రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అంతకు ముందు బస్సు నడుపుతున్న బస్సుపై చెట్టు విరిగిపడుతుండటాన్ని గమనించి అప్ర మత్తమైన డ్రైవర్ రామస్వామి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను సురక్షితంగా కాపాడగా సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు డ్రైవర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# రేపటి నుంచి కవ్వాల్ బర్డ్ ఫెస్టివల్ అవగాహన సదస్సు

మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
1,2 తేదీల్లో మంచిర్యాల జిల్లాలోని కలెక్టరేట్ వద్ద బర్డ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పక్షి ప్రేమికులు అమితంగా ఇష్టపడే బర్డ్ ఫెస్టివల్‌ను కవ్వాల్ టైగర్ రిజర్వు గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో వైవిధ్యం, సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అటవీ శాఖ, డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వ హిస్తుందన్నారు. ప్రముఖ పక్షి నిపుణులు, శాస్త్రవేత్తలు వివిధ పక్షుల జాతులపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పక్షి ప్రేమికులు, విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

# పీఎం మనీకి బాత్‌లో కైలాష్ పేరు



### గిరిజన భాషల గుర్తింపునకు కృషి చేయాలన్న ప్రధాని
### అభినందించిన డీఈవో ప్రణీత

ఆదిలాబాద్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
మారుతున్న కాలంతో పాటు అంతరిం చిపోతున్న గిరిజన భాషలయిన గోండు, కొలామి అభివృద్ధి కోసం ఏఐ టెక్నాలజీ ద్వారా (కృత్రిమ మేధ) వాటికి గుర్తింపు తీసుకువస్తున్న ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలానికి చెందిన గౌరాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కైలాష్ పేరును ప్రస్తావిస్తూ, భాషలను బ్రతికించుకోవడం కోసం చేస్తున్న కృషిని ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ తన మన్ బాత్‌లో ప్రస్తావిస్తు అభినందించారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కైలాష్ అంత రించిపోతున్న గిరిజన గోండ్, కొలామి భాషలకు మరింత గుర్తింపు తీసుకురావాలని, రాబోయే తరాలకు తాను ఎంచుకున్న ఏఐ టెక్నాలజీ ద్వారా కృషి చేయాలని సూచించారు. మారుమూల జిల్లాగా పేరుందిన ఆదిలా బాద్ జిల్లాలోని అందులో మరింత వెనుకబడిన మం డలంగా పేరుందిన ఇంద్రవెల్లి మండలంలోని గౌరాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కైలాష్ గత నెలలో ప్రకటించిన పద్మశ్రీ అవార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇది ప్రధానమం త్రి నరేంద్ర మోడీ దృష్టికి వెళ్లడంతో గత రెండు రోజుల త్రి క్రితం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమంలో కైలాష్ పేరును, ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తిస్తూ ప్రస్తావించి, అభినందనలు తెలియజేశారు. దీంతో గు రువారం ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, పలువురు కార్యాలయ అధికారులు, ఉద్యోగులు కైలాష్ దంపతులను, వారు ఎన్నో విధాలుగా గిరిజన భాషలను బ్రతికించుకోవడం కోసం చేస్తున్న కృషిని గుర్తించి శాల వాతో సత్కరించి అభినందించారు. ప్రధానమంత్రి అభి నందనలతో వారు చేస్తున్న కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. విద్యాశాఖ తరపున తమ పూర్తి సహకారం ఉంటుందని వెల్లడించా రు. జాతీయస్థాయిలో గోండు, కొలామి ఇతర గిరిజన భాషలు అంతరించిపోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు జే నారాయణ, శ్రీకాంత్ గౌడ్, ఉస్మాన్, సూపరింటెండెంట్ మధుసూదన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇచ్చోడ, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వ్యక్తి మృతి చెందిన ఘటన నియోజకవర్గంలోని సోనాల మండల పరిధిలో చోటు చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బొంపాల పోశెట్టికి చెందిన మోటార్ సైకిల్ పై షేక్ ఇషాక్ అనే అతను వాహనం వెనుక కూర్చుని పోశెట్టి చేనులోకి పోయి తిరిగి వస్తున్న క్రమంలో టివిటి గ్రామం వైపు నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో షేక్ ఇషాక్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించి నట్లు తెలిపారు.

# చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు

మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది సాధారణ జైలుశిక్ష విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కె. నిరోష గురువారం తీర్పునిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. సీసీసీ నస్పూర్కు చెందిన వొంటెల సత్యనారాయణరెడ్డి వద్ద 2017లో కరీంనగర్ జిల్లా వీణవంకకు చెందిన మ్యాకల సత్య నారాయణరెడ్డి రూ.8 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ సమయంలో చెక్కులు ఇచ్చాడు. ఒప్పంద ప్రకారం తీసుకున్న అప్పు చెల్లించే గడువు తీరింది. ఆ తర్వాత బ్యాంకులో చెక్కులు డిపాజిట్ చేయగా బౌన్స్ అయ్యాయి. సాక్ష్యాధారాలు పరిశీలించి నేరం రుజువు కావడంతో మ్యాకల సత్యనారాయణరెడ్డికి ఏడాది సాధారణ జైలుశిక్షతోపాటు తీసుకున్న అప్పు రూ.8 లక్షలు చెల్లించాలని మేజిస్ట్రేట్ తీర్పునిచ్చింది.

# దాడి కేసులో ఒకరికి జరిమానా

మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
పాత మంచిర్యాలకు చెందిన ఈద శ్రీనివాస్పై దాడి చేసిన కేసులో రావుల రాజ్యుమార్కు రూ.10వేలు జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కె. నిరోష గురువారం తీర్పునిచ్చింది. సీఐ ప్రమోద్ రావ్ కథనం ప్రకారం.. శ్రీనివాస్‌కు చెందిన బ్యాంకు అటాచ్ ఉన్న బజాజ్ ఫైనాన్స్ రాజ్‌కుమార్‌కు నెల వాయిదా పద్ధతిలో చెల్లించేందుకు రూ.30 వేల వాషింగ్ మిషన్ ఇప్పించాడు. వాయిదాలు సకాలంలో చెల్లించలేదు. జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## రంగనాయక శివాలయంలో
# ఎమ్మెల్సీ విఠల్ పూజలు

బెజ్జూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
బెజ్జూర్ మండల కేంద్రంలో రంగనాయక శివాలయం గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సందర్శించిస్వామివారికి పాలాభి షేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ విట్టల్‌కు వేదొచ్చారణలతో ఆశీర్వాదం అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ని సత్కరించి తీర్థ ప్రసాదలు అందజే శారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు పంద్రం పుష్పలత, ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మహేష్, మాజీ సర్పంచులు కోండ్ర జగ్గా గౌడ్, ఉమ్మెర లింగయ్య, కోద్ద విశ్వేశ్వర్, పెద్దల సుగుణ, మాజీ ఎంపిటిసి నాయిని భాగ్య, కాంగ్రెస్ నాయకులు సామల రాజన్న, రంగు సురేష్ గౌడ్, దోశే మహేష్, ఏనుక శ్రీహరి, శ్రీకాంత్ గౌడ్, సకారం తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసేందుకు
# సింగరేణి వెసులుబాటు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న సింగరేణి పట్టభద్రులైన ఉద్యోగులు ఓటు వేయడానికి సంస్థ వెసులుబాటు కల్పించింది. గురువారం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కానీ ఉద్యోగుల విధి నిర్వహణ సమయంలో రెండు గంటలు వెసులుబాటు కల్పించింది. రెండో షిఫ్ట్, రాత్రి షిఫ్ట్ ఉద్యోగులకు ఓటు వేయడానికి అవకాశం ఉంది. మొదటి షిఫ్ట్ ఉద్యోగులకు సమయం సరిపోదు. దీంతో మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటల వరకు ఓటు వేసి వచ్చేందుకు అనుమతి ఇచ్చింది. . దీంతో వారంతా ఓటు హక్కును సద్విని యోగం చేసుకున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో పట్టభద్రులైన ఉద్యోగులు సుమారు 3,200 మంది ఉన్నట్లు అంచనా. ఇటీవల కారుణ్య ఉద్యోగాలు, నోటిఫికేషన్లలో వేలాది మంది యువకులు కంపెనీలో ఉద్యోగాల్లో చేరారు. వీరిలో అధిక శాతం డిగ్రీ, ఆపై చదివిన వారు ఉండడం గమనార్హం.

## ఎమ్మెల్సీ ఎన్నికల
## పోలింగ్ నిర్వహణ తీరును
## వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించిన
# కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)
జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సమయానుసారంగా ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ కేంద్రాలలో నమోదైన పోలింగ్ శాతం వివరాలను తెలుసుకోవాలన్నారు.

# లోహర్ జాతకం మారిపోయింది!



మూడేళ్ళ క్రితం శ్రీవిష్ణు మూవీ 'అల్లూరి'లో నటించిన కాయదు లోహర్ తాజాగా 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీతో మరోసారి తెలుగువారిని పలకరించింది. ఈ సారి ఈ మూవీని తెలుగువాళ్ళు బాగానే ఆదరించారు. తమిళ డబ్బింగ్ సినిమా అయినా... గత వారం విడుదలైన సినిమాలలో కాస్తంత ఆదరణ దీనికే లభించింది. దాంతో కాయదు లోహర్ పై మన నిర్మాతలు దృష్టి సారించారు. మరీ ముఖ్యంగా కాయదు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని డైరెక్ట్ గా కాయదు చెప్పలేదు కానీ ఓ తెలుగు సినిమాలో తనకు ఛాన్స్ లభించిందని తెలిపింది. ఈశాన్య భారత్ లో పుట్టిన కాయదు లోహర్ పెరిగింది పూణేలో. అయితే ఇప్పటికే అమ్మడు దక్షిణాది చిత్రాలను చుట్టేసింది. ఏ భాషా చిత్రంలో నటించానా ఆ భాషను నేర్చుకోవడానికి కాయదు గట్టిగా ప్రయత్నిస్తుంది. అలా ఇప్పటికే చక్కగా తమిళం మాట్లాడేస్తోంది. తెలుగులో 'అల్లూరి'లో నటించే సమయంలో కాస్తంత మన భాషనూ అర్థం చేసుకునే స్థితికి చేరింది. ఇప్పుడిప్పుడే క్యూట్ క్యూట్ గా తెలుగు పదాలను పలుకుతోంది. ఇంతకూ విషయం ఏమంటే... విశ్వక్ సేన్‌హీరోగా కె.వి. అనుదీప్ దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న 'ఫంకీ' మూవీలో కాయదు ఛాన్స్ దక్కించుకుంది. ఇవాళ సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థలోకి ఏ హీరోయిన్ అయినా అడుగుపెడితే... వాళ్ళ జాతకం మామూలుగా ఉండటం లేదు. వరుసగా అదే బ్యానర్ లో సినిమా ఛాన్సులు దక్కడమే కాదు... కలిసొస్తే... స్టార్ హీరోల పక్కన కూడా అవకాశం లభిస్తుంటుంది. అంత గొప్ప ఛాన్స్ దక్కడం పట్ల కాయదు ఫుల్ ఖుషీలో ఉంది.

# అమీషా పటేల్‌కు చేదు అనుభవం





బాలీవుడ్ నటి అమీషా పటేల్‌కు చేదు అనుభవం ఎదురైంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివుడిని దర్శించుకునేందుకు ముంబై జుహూలోని ఓ శివాలయానికి వెళ్లారు అమీషా పటేల్. ఇక అమీషా పటేల్ వచ్చిందని తెలిసిన అక్కడి భక్తులు, బాబాలు ఒక్కసారిగా ఆమెని చూసేందుకు ఎగబడ్డారు. అమీషా ఆలయంలో పూజలు చేస్తున్న సమయంలో అమెతో ఫొటోలు దిగేందుకు ఫ్యాన్స్‌తో పాటు సాధువులు సైతం పోటీ పడ్డారు. ఒక్కసారిగా ఆమెను చుట్టుముట్టి ఫొటోలు తీసుకున్నారు. అయితే సెల్ఫీల కోసం జనాలు ఎగపడటంతో అమీషా చాలా ఇబ్బంది పడిరది. అది గమనించిన టెంపుల్ సెక్యూరిటీ వారిని చెదరగొట్టే ప్రయత్నం చేయడంతో పాటు. అమీషాతో సెల్ఫీ దిగేందుకు ముందుకు వచ్చిన ఒక సాధువుని అక్కడి నుంచి లాక్కెల్లారు. ఇక బాబా నుంచి తనను రక్షించినందుకు టెంపుల్ సెక్యూరిటీ సిబ్బందికి అమీషా పటేల్ కృతజ్ఞతలు తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే గదర్ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది అమీషా పటేల్. సన్నీ డియోల్ హీరోగా వచ్చిన ఈ చిత్రంలో అమీషా కథానాయికగా నటించింది. అనిల్ శర్మ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం దాదాపు రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

# మాపై లవ్ జిహాద్ ఆరోపణలు చేస్తున్నారు



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న వారితో ప్రియమణి ఒకరు. దక్షిణాది చిత్రపరిశ్రమతో పాటు బాలీవుడ్‌లోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రియమణి. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసి ఒకపక్క బుల్లితెరపై పలు షోలకు జడ్జిగా రాణిస్తూనే.. వరుస సినిమాలు చేస్తూ సందడి చేస్తుంది. ఈ క్రమంలోనే ఇటీవల 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' అనే చిత్రంలో మెరిసిన ఈ అమ్మడు.. ఇప్పుడు దళపతి విజయ్ 'జననాయగన్', 'ది ఫ్యామిలీ మ్యాన్' వంటి సినిమాలతో బిజీగా ఉంది. ఈ క్రమంలోనే వరుస ఇంటర్వ్యూస్ ఇస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇందులో భాగంగా.. ఇప్పటికే తన పెళ్లి గురించి పలుమార్లు ప్రస్తావించిన ప్రియమణి మరోసారి తన మ్యారేజ్ లైఫ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసింది. 'నేను ముస్తఫా రాజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. మా ఎంగేజ్‌మెంట్ సమయంలో ఈ విషయాన్ని ఆనందంగా అందరితో పంచుకోవాలనుకుంటే సంతోషిస్తారు అనుకున్నాను. కానీ అప్పటి నుంచే మాపై లవ్ జిహాద్ ఆరోపణలు చేస్తున్నారు. మా పెళ్లి విషయంలో ట్రోలింగ్ ఇప్పటికి జరుగుతూనే ఉంది. మేమిద్దం కలిసి ఉన్న ఫొటో షేర్ చేస్తే.. 90% మంది మా పెళ్లి గురించే కామెంట్స్ చేస్తారు. అంతే కాకుండా.. మీ పిల్లలు భవిష్యత్తులో ఐసిస్‌లో చేరుతారు అంటూ కామెంట్స్ చేస్తారు. అలాంటివి చాలా బాధకరంగా అనిపిస్తాయి. కానీ తన జీవితాన్ని తనకిష్టమైన విధంగా కొనసాగించాలని నిర్ణయించుకున్నాము. కాబట్టి ఇవ్వనీ పట్టించుకోము. అయినప్పటికీ మాపై ఇలాంటివి చేస్తూనే ఉన్నారు' అంటూ చెప్పుకొచ్చింది.

# రజనీకాంత్ సరసన పూజా హెగ్డె ఫిక్స్

అధికారికంగా తెలిపిన కూలీ మూవీ టీం రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'. నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రధారులు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది. దీనికి సంబంధించి ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లునిక్ పోస్టర్ పూజా హెగ్డేనంటూ ఖరారు చేశారు. ఇందులో పూజా ఇందులో కీలక పాత్రలో నటించనున్నారా, ప్రత్యేక గీతంలో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు 'జైలర్'లోని 'కావాలయ్యా' పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ పవర్‌పుల్ రోల్‌లో కనిపిస్తారు. ఆమిర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు ఆగస్టులో రిలీజ్ చేసే అవకాశం ఉంది.



# రాజమౌళిపై సంచలన కామెంట్స్

## ఆయన వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్



టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు రాజమౌళి, ఆయన సతీమణి రమా రాజమౌళి వివాదంలో చిక్కుకున్నారు. జక్కన్న స్నేహితుడైన యు.శ్రీనివాస్ రావు రాజమౌళి టార్చర్ భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సుసైడ్ నోట్ రాయడంతో పాటు సెల్ఫీ వీడియో తీసి విడుదల చేయడం సంచలనంగా మారింది. రాజమౌళిది నాది 34 ఏళ్ళ స్నేహం. ఈటీవీలో రాజమౌళి శాంతి నివాసం సీరియల్ చెయ్యక ముందు నుంచే మేం ఇద్దరం ఫ్రెండ్స్. ఈ విషయం అందరికి తెలుసు. యమదొంగ సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నేను చేశాను. కానీ రాజమౌళి జీవితంలో ఒక మహిళ ప్రవేశించడంతో నన్ను దూరం పెట్టారు. రాజమౌళి స్టార్ డైరెక్టర్ అయ్యాక ఈ విషయం ఎవరికైనా చెప్తానని.. నన్ను ఇండస్ట్రీలో లేకుండా చేశాడు. చివరకి నేను చనిపోయే దాకా తెచ్చాడు. పోలీసులు కేసు ఫైల్ చేసి రాజమౌళికి రమ రాజమౌళికి లై డిటెక్టర్ టెస్ట్ చెయ్యాలి అంటూ సుసైడ్ నోట్‌లో రాసుకోచ్చాడు. రాజమౌళి క్షుద్ర విద్యలని వచ్చని.. అతడికి అడ్డుగా వస్తారని అనుకున్న దర్శకులందరనీ పక్కకు తప్పించి తానే నెంబర్ వన్ డైరెక్ట్ అయ్యాడని తెలిపాడు.

# ఆస్కార్ విన్నర్ జీన్ హ్యాక్‌మాన్ మృతి



రెండు సార్లు అస్కార్ అవార్డు అందుకున్న జీన్ హ్యాక్‌మాన్.. అమెరికాలోని తన నివాసంలో శవమై తేలాడు. న్యూమెక్సికోలోని శాంటా ఫీ ఇంట్లో అతని మృతదేహాన్ని గుర్తించారు. ఆయన భార్య బెట్సీ అరకావా, కుక్క కూడా ఆ ఇంట్లో ప్రాణాలు కోల్పోయి ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. శాంటా ఫీ కౌంటీ పోలీసు అధికారి ఆడన్ మెండోజా ముగ్గురి మరణాలను ధ్రువీకరించారు. ప్రస్తుతం ఈ కేసు విచారణలో ఉన్నట్లు చెప్పారు. ద ఫ్రెంచ్ కనెక్షన్ చిత్రంలో నటించిన హ్యాక్‌మాన్‌కు ఆస్కార్స్‌లో బెస్ట్ యాక్టర్ అవార్డు దక్కింది. ఇక అన్‌ఫర్గీవన్ చిత్రంలో ఆయన బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ అవార్డు దక్కింది. ఆస్కార్స్‌తో పాటు రెండు సార్లు బాఫ్టా, నాలుగు గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్నాడు.

# విధుల్లో ఉద్యోగులు నిర్లక్ష్యం వస్తే చర్యలు





- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా
- ఇంద్రవెల్లిలో పోలింగ్, పీహెచ్‌సీల తనిఖీ
- ఇంద్రవెల్లిలో అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఐదుగురు పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ..
- మెడిసిన్ స్టోర్ రూమ్, ఓపీ, ఈసీజీ గదులను తనిఖీ చేసిన కలెక్టర్

**ఉట్నూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇంద్రవెల్లి ప్రభుత్వ దవాఖాన వైద్యుడితో పాటు నలుగురు వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉద్యోగులు విధులు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ చేసిన సందర్భంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్‌తో పాటు సీఎచ్ఓ సందీప్, పీఎచ్ఎన్ జ్యోతి, సూపర్వైజర్ సురేష్, ఎంఎల్ హెచ్ పూజ ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజర్ అవడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అదనపు డీఎంఎచ్ఓ మనోహర్‌తో ఫోన్లో మాట్లాడుతూ విధులకు గైర్హాజరైన వారిపై ఆరా తీశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లవేళలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు ఆసుపత్రిలోని మెడిసిన్ స్టోర్ రూమ్, ఓపితో పాటు డెలివరీ రూం, ప్రాథమిక పరీక్ష గది, ఈసీజీ, ఏఆర్?యు, ఏఎస్వి గదులను పరిశీలించారు. టీటీ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయా లేదా, ఐరన్ పోలిక్ టాబ్లెట్స్ పాఠశాలల్లో ప్రతివారం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇతర వివరాలను డాక్టర్ పూజితను అడిగారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి సంతకం చేసిన ప్రకారం వైద్యులు, సిబ్బంది ఉన్నారా లేరా అని పరిశీలించి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వారికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి నరేందర్‌ను ఆదేశించారు. ఆస్పత్రిలోని రోగులను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలని, గర్భిణుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. వైద్యం కోసం వచ్చిన గర్భిణులు, రోగులతో వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్ సీలో పరిశుభ్రత లోపించి ఉండడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండని వైద్యులతోపాటు వైద్య సిబ్బందిలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యురాలు పూజిత, సిబ్బంది రజనీకాంత్, అన్సారీ తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లిల్లో ప్రీవెడ్డింగ్
# బ్యాన్ చేయాలని ప్రతిజ్ఞ



**ఉట్నూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

లంబాడా పెళ్లిల్లో ఇక నుంచి ప్రీ వెడ్డింగ్ షూటింగ్ బ్యాన్ చేస్తున్నట్లు శ్యామ్ నాయక్ తండాలో లంబాడా కులస్థులు బ్యాన్ చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఉట్నూర్ మండలంలోని శ్యామ్ నాయక్ తండాలో దేవాలయంలో లంబాడా కులస్తులు సమావేశం నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా ఇప్పటి నుండి గ్రామంలో లంబాడా కులస్థుల ప్రీ వెడ్డింగ్ షూటింగ్, డీజెలు, హల్దీ పంక్షన్‌లు బ్యాన్ చేస్తున్నట్లు బంజారా సమా జం అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఇప్పటి నుండి లంబాడా, బంజారా సమాజం ప్రకారమే మ్యారేజ్‌లు చేయాలని లంబాడా నాయకులు ధర్మ నాయక్ తెలిపారు. ఈ తీర్మానాలు అతిక్రమిస్తే వారి శుభ కార్యక్రమాలకు హాజరుకాకు దదని స్పష్టం చేశారు. ఖర్చులు తరిచిమోపాడు అవుతున్న నేపథ్యంలో సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పోలీస్ అధికారులపై ఎన్నికల
# సంఘానికి ఫిర్యాదు చేస్తాం
### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని, వారిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని, నస్పూర్, మంచిర్యాల కేంద్రాల్లో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన మండిపడ్డారు. ఈ మేరకు గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటు వేసిన ఓటర్లు బాహటంగా బీజేపీ గెలుస్తుందని చెబుతుండడంతో ఓటమిని ఒప్పుకోలేని కాంగ్రెస్ నాయకులు గందరగోళం సృష్టించాలనే ఉద్దేశంతో నస్పూర్ లో ఎస్ఐ సుగుణాకర్ భాజపా కార్యకర్తలపై లాఠీచార్జి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం సరికాదన్నారు. అదే విధంగా గోదావరిఖనిలో న్యాయవాదులు బీజేపీకి మద్దతుగా ఉండడంపై గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి న్యాయమూర్తులతో దురుసుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికార పార్టీ అండదండలతో అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన గమనించిన మేధావి వర్గమైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీ అభ్యర్థులే సరైన వారని ఓటు వేశారని అన్నారు. ఇందులో బీజేపీ నాయకులు విజయ్, నగేష్, లాలమన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేత్ర వైద్యశిబిరం

**నిర్మల్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పెన్షనర్ల సంఘ భవనంలో నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న ఓ ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## క్రీడలతో క్రీడాకారుల మధ్య
# స్నేహభావం పెరుగుతుంది
### ఆదిలాబాద్ ఎంపీ నగేష్

**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 27 (ప్రభాత సమాచారం)**

క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల క్రీడాకారుల మధ్య స్నేహభావం పెరుగుతుందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ అన్నారు. బజార్‌హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో మినీ స్టేడియంలో నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 48వ అంతరాష్ట్ర క్రీడ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింథటిక్ మ్యాట్, మెర్క్యూరీ విద్యుద్దీపాల మధ్య క్రీడలను ఐదు దశాబ్దాలుగా నిర్వహించడం అభినందనీయ మని ప్రశంసించారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన యూత్ సభ్యులు కలిసికట్టుగా పనిచేయడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పో రెడ్డి శ్రీనివాస్, సహకార సంఘం చైర్మన్ మేకల వెంకన్న, జడ్పీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు తాటిపల్లి రాజు, నాయకులు కొత్త శంకర్, నానం రమణ, అలికే గణేష్, ఎట్టమ్ రాములు, చట్ల సుకుదేవ్, మాజీ ఎంపీటీసీ ఈశ్వర్, యూత్ అధ్యక్షులు ఆత్రం హరీష్, మడవి కళ్యాణ్, శ్రీకాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY